# ప్రజాస్వరం

PRAJASWARAM తెలుగు దినపత్రిక

మెదక్ సంపుటి : 18 సంచిక : 327 శుక్రవారం, జులై 25, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam



MHR TV





## సోనియా గాంధీ రాసిన లేఖ

# నాకు ఆస్కార్ లాంటిది

- కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అనవచ్చన్న సీఎం
- రాహుల్ గాంధీ ఆత్మతో నా ఆత్మ కలిసినందునే ముఖ్యమంత్రిని అయ్యానని వ్యాఖ్య
- కులగణన విషయంలో తెలంగాణ మోడల్ గురించి దేశమంతా చర్చ సాగుతోందన్న ముఖ్యమంత్రి



**న్యూఢిల్లీ / హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక లేఖ రాయడం, దానిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రశంసిస్తూ రాసిన లేఖ తనకు ఆస్కార్, నోబెల్ బహుమతి లాంటిదని, ఇది తన జీవితకాల సాధన అని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ నుంచి రాని వ్యక్తి అయినప్పటికీ సీఎం ఎలా అయ్యారని చాలా మంది అడుగుతున్నారని.. అయితే రాహుల్ గాంధీ ఆత్మతో తన ఆత్మ కలిసిందని ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని తాను నిర్ణయించుకున్నానని చెప్పారు. అనుకున్నవన్నీ అమలు చేశాను కాబట్టే నేడు తెలంగాణ మోడల్ గురించి దేశమంతా మాట్లాడుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ మాట తనకు బంగారు గీత అని రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేను కులగణనకు రోల్ మోడల్‌గా కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రశంసించారు. ఇందిరా భవన్‌లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర రాష్ట్ర నాయకులతో కలిసి ఈ సర్వే వివరాలను రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా పార్టీ ఎంపీలకు సమర్పించారు.

2లో..



## తెలంగాణలో

# జోరుగా వానలు

### మరో మూడు రోజులు ముసురే

**హైదరాబాద్** తెలంగాణలో కరవుదీర వానలు పడుతున్నాయి. జులై మొదటి వరకు అనుకున్న వర్షాలు పడలేదు. కానీ గత వారం పది రోజుల నుంచి మాత్రం వానలు దంచి కొడుతున్నాయి. హైదరాబాద్‌సహా అన్ని జిల్లాల్లో వర్షాలు ఎడతెరిపిలేకుండా కురుస్తున్నాయి. ఈ దెబ్బకు చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి వర్షపాతాలు నమోదు అవుతున్నాయి. వాగులు వంకలు పొంగుతున్నాయి. ఈ దెబ్బకు కొన్ని ప్రాంతాల్లో రహదారులు తెగిపోతున్నాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్నాయి. మరో మూడు రోజులు వానలు తప్పవని వాతావరణ శాఖ చెబుతోంది. తెలంగాణలో పట్టిన ముసురు రికార్డు స్థాయి వానలకు కారణమవుతోంది. హైదరాబాద్‌లో అయితే పొద్దస్తమానం ఆకాశానికి చిల్లులు పడినట్టు వాన పడుతూనే ఉంది. గురువారం కాస్త పరిస్థితి అలానే ఉంది. రాత్రి నుంచి జల్లులు పడుతూనే ఉన్నాయి. మధ్య మధ్యలో కాస్త గ్యాప్ ఇస్తూ వానలు కమ్మేస్తున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అధికారులు అప్రమత్తమయ్యారు. చెరవు గట్లు, కాలువల కట్టలు పరిశీస్తున్నారు. బలహీనంగా ఉన్న చోట చర్యలు తీసుకుంటున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తీసుకెళ్తున్నారు. తెలంగాణవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న జలపాతాలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో పర్యాటకులు ఆ ప్రాంతాలకు వెళ్లి ఎంజాయ్ చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకుల రాకను అధికారులు నిషేధించారు. పరిస్థితులు ప్రమాదకరంగా మారడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఫలించిన హైడ్రా కృషి

### - రెండు రోజుల్లోనే ఇలా




**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో నాలాలు చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లడం ఒక నిత్య సమస్యగా మారింది. ముఖ్యంగా శంకరపల్లిలోని బుల్కాపూర్ చెరువు నుండి హుస్సేన్ సాగర్‌కు వరదనీరు చేరే నాలా పరిస్థితి గతంలో అత్యంత దారుణంగా ఉండేది. ఎన్నిసార్లు శుభ్రం చేసినా, టన్నుల కొద్దీ వ్యర్థాలు మళ్లీ పేరుకుపోతూ ఉండేవి. అయితే.. నగరంలోని పలు ప్రాంతాల్లోని నాలాలను శుభ్రం చేయడంలో నిమగ్నమైన 'హైడ్రా' ప్రత్యేక బృందాలు బుల్కాపూర్ నాలా రూపురేఖలను పూర్తిగా మార్చివేశాయి. టోలీచౌక్ సమీపంలోని హకీంపేట ప్రాంతంలో రెండు రోజుల పాటు హైడ్రా సిబ్బంది అవిశ్రాంతంగా శ్రమించి, బుల్కాపూర్ నాలాను సమూలంగా శుభ్రం చేశారు. ఈ అసాధారణ కృషికి ముందు నాలా ఒకలా ఉండగా, పారిశుధ్య పనుల అనంతరం అది సరికొత్త రూపం సంతరించుకుంది. హైడ్రా బృందాల అంకితభావం, సమర్థత పట్ల ప్రజల నుండి విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కేవలం బుల్కాపూర్ నాలానే కాదు, నగరంలోని ఇతర ప్రాంతాల పారిశుద్ధ్యంపై కూడా 'హైడ్రా' బృందాలు దృష్టి సారించాయి. ముఖ్యంగా బతుకమ్మ కుంట పరిరక్షణకు చేపట్టిన

2లో..

### ఫిడే చెస్ ఫైనల్‌కు చేరుకున్న

## దివ్య దేశ్ ముఖ్



2లో..

# బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో కీలక పరిణామం

### - ఆర్డినెన్స్‌ను కేంద్ర హోంశాఖకు పంపించిన గవర్నర్



**హైదరాబాద్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌ను న్యాయ సలహా నిమిత్తం కేంద్ర హోంశాఖకు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదం కోసం గవర్నర్‌కు పంపించగా, తాజాగా ఆయన దానిని కేంద్ర హోంశాఖకు పంపించారు. దీనితో బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదే సమయంలో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు వెళతామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ పరిస్థితుల్లో గవర్నర్ ఆర్డినెన్స్‌ను కేంద్రానికి పంపించడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో సెప్టెంబరు 30లోగా స్థానిక ఎన్నికలు జరపాలని ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే.

# పైలట్ల మానసిక స్థితిపై ఆందోళన

### అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత 112 మంది పైలట్ల సిక్‌లీవ్




**న్యూఢిల్లీ** గత నెల 12న అహ్మదాబాద్‌లో జరిగిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ దుర్ఘటన తర్వాత నాలుగు రోజుల్లో 100 మందికిపైగా ఏయిరిండియా పైలట్లు మెడికల్ లీవ్ తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటన చేసింది. కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహుల్ గురువారం లోక్‌సభలో ప్రసంగిస్తూ 274 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటనపై పైలట్ల మానసిక ఆరోగ్యాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. విమాన ప్రమాదం జరిగిన రోజే 51 మంది పైలట్లు, 61 మంది ఫ్లైట్ ఆఫీసర్లు లీవ్ పెట్టడం ప్రభుత్వం దృష్టిని ఆకర్షించింది. "ఇటువంటి ఘటనల తర్వాత సిబ్బందిలో మానసిక ఒత్తిడిని గుర్తించి, దాన్ని సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని మంత్రి వ్యాఖ్యానించారు. 2023 ఫిబ్రవరిలోనే కేంద్రం అన్ని ఎయిర్‌లైన్స్‌కు పలు సూచనలు చేసింది. వైద్య పరీక్షల సమయంలో పైలట్ల మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయడం, పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పియర్ సపోర్ట్ గ్రూపులు ఏర్పాటు చేసి, పైలట్లు, ఏటీసీలకు మానసిక ఒత్తిడిని గుర్తించేందుకు,

2లో..

## ఎటువంటి పరిస్థితి వచ్చినా

# ఎదుర్కోవాలి


### - భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి
### - అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పుడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

# బ్రిటన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం


### - రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరిగే అవకాశం



**న్యూఢిల్లీ** భారతదేశం, యూకే మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యూకే ప్రధానమంత్రి సర్ కీర్ స్టార్మర్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య ఆరు బిలియన్ పౌండ్ల వాణిజ్యం జరిగేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ ఒప్పందం వల్ల యూకే ఆర్థిక వ్యవస్థకు సంవత్సరానికి 4.8 బిలియన్ పౌండ్ల మేర లాభం జరుగుతుంది. భారతదేశం నుంచి యూకేకి 11 బిలియన్ పౌండ్ల విలువైన వస్తువుల దిగుమతులు ఇప్పటికే జరుగుతున్నాయి. కొత్తగా జరిగిన ట్రేడ్ డీల్ వల్ల వస్త్రాలు, ఆభరణాలు వంటి భారతీయ ఎగుమతులు మరింతగా చౌకగా బ్రిటన్ లో లభిస్తాయి. యూకే నుంచి భారతదేశానికి ఎగుమతి చేసే వస్తువులపై సగటు సుంకం 15 నుంచి 3 శాతానికి తగ్గించారు. ఇది యూకే కంపెనీలకు మేలు చేస్తుంది. మద్యం ఎగుమతులపై సుంకం 150 శాతం నుంచి 75 శాతం తగ్గించారు. 2035 నాటికి ఇది 40 శాతానికికి చేరుతుంది. ఈ ఒప్పందం యూకేలో 2,200 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని స్టార్మర్ పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలు ఏరోస్పేస్, టెక్నాలజీ, అధునాతన తయారీ రంగాలలో ఇంజనీర్లు, టెక్నీషియన్లు, సప్లై చైన్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి. భారతీయ ఎగుమతులపై 99 శాతం పన్నులు సున్నాకు వచ్చాయి. వస్త్రాలు, ఆభరణాలు, ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాల భాగాలను యూకే మార్కెట్‌లోకి సులభంగా భారతీయ కంపెనీలు ప్రవేశ పెట్టవచ్చు. భారతీయ కంపెనీల నుంచి యూకేకి

2లో..

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మేడ్చల్, జూలై 24( ప్రజా స్వరం )** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను మేడ్చల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని జయశంకర్ సార్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా, లేకున్నా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కేటీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నవీన్ రెడ్డి, నాయకులు విష్ణుచారి, నిశిత, అరుణ, విఠల్, ప్రవీణ్. మహేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, నర్సింగ్ గౌడ్, మహ్మద్ లల్లు, సంజీవరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కరించండి సారు

**– మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ ను వేడుకున్న ప్రజలు**



**మేడ్చల్, జూలై 24( ప్రజాస్వరం )** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని మేడ్చల్ నగరంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని, మహిళలు బిజెపి నేతలు మున్సిపల్ కమిషనర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇదేవిధంగా చెత్త సేకరణ సమస్యను సైతం పరిష్కరించాలని కోరారు. ఏప్రిల్ నుండే మేడ్చల్ మున్సిపల్ లో నీటి సరఫరా సరిగ్గా లేక మూడు నాలుగు రోజులైనా నీళ్లు రాక మున్సిపల్ లోని ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. నీటి సరఫరా పై ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా గత కమిషనర్ ను కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి, గిర్మాపూర్, పూడూర్, గ్రామలు కలిపి దాదాపు లక్ష యాభైవేల ప్రజలు వరకు ఉంటారని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మంచినీటి సరఫరాపై తగిన ప్రణాళిక జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయి సంబంధిత ఆధికారులకు ప్రతిపాదనలు పంపాలని వారు కమిషనర్ ను కోరారు. భవిష్యత్తులో మంచినీటి సరఫరా పై మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి బిజెపి నాయకులు సాకర్ బోయిన వెంకటేష్ ముదిరాజ్, నర్సింగ్ రజక శ్రీనివాస్ నడికొప్పు లక్ష్మి విజయలక్ష్మి చంద్రకళ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు

### ఎం పద్మ దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి



**రామయంపేట. 24. ( ప్రజా సర్వం)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు గౌరవ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారిని గురువారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ వీరితో పాటు న్యాయవాది జీవన్రావు,మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు నాయకులు జుబర్ అహ్మద్,ఫాజిల్, ఫరూక్,అహ్మద్ తదితరులు కూడా కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## లారీ తో ఢీ కొట్టి వ్యక్తి హత్య లారీ డ్రైవర్ క్లీనర్ రిమాండ్




**రామయంపేట. 24.( ప్రజా సర్వం )** మెదక్ జిల్లా నార్సింగి 44వ జాతీయ రహదారిపై లారీ తో ఢీకొట్టి ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. బుధవారం సాయంత్రం నార్సింగ్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఒక కారును అతివేగంగా వచ్చిన లారీ నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ కారును ఢీకొట్టారు, ఇదే క్రమంలో ప్రశ్నించిన కాల్వ సత్తిరెడ్డి అనే వ్యక్తి పైకి లారీ ఎక్కించి హత్య చేసి పరారైన కేసులో దర్యాప్తు చేపట్టిన నార్సింగి ఎస్సై సృజన, రాజస్థాన్ రాజస్థాన్ చెందిన లారీ డ్రైవర్ మోహిన్, క్లీనర్ హాసిన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు రామాయంపేట సిఐ వెంకట్రాజ గౌడ్ తెలిపారు

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## సమాచార ప్రత్యేక కమీషనర్ ప్రియాంక







**రంగారెడ్డి (ప్రజాస్వరం)** ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార ప్రత్యేక కమిషనర్ ప్రియాంక అన్నారు. గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజచిగా నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు. అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ. 3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్‌కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు , సెమినార్ లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ రోజు ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై, మరియు 99TV చీఫ్ ఎడిటర్ బాలనారాయణ శిక్షణా తరగతులలో డిజిటల్ మీడియాపై ప్రసంగించారు.సమావేశంలో రంగారెడ్డి జిల్లా DRDA పిడి శ్రీలత పాల్గొని DRDA విధానాలను, సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు.మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం, TUWJ రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సలీంపాషా, కార్యదర్శి ఎం. సత్యనారాయణలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పది రోజుల్లో చోరికి పాల్పడిన నలుగురు దొంగలు అరెస్ట్.. డిఎస్పీ నరేందర్ గౌడ్



**చిన్న శంకరంపేట (ప్రజా స్వరం) జులై 24** పది రోజులలో చోరీ కేసును చేదించి, చోరీకి పాల్పడిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో చిగుల ఎల్లమ్మ మృతి చెందడంతో ఆమెకు సంబంధించిన బంగారు వెండి ఆభరణాలను ఆమె పెద్ద కుమారుడు చిగుళ్ల మల్లయ్య ఇంట్లో ఉంచుకోవడం జరిగింది, 10 రోజుల క్రితం చిగుళ్ల మల్లయ్య ఇంట్లో చోరీ జరగడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు, కేసు నమోదు చేసుకున్న స్థానిక పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు, సోమవారం ఉదయం పోలీసుల పెట్రో కార్ ను చూసి నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా అక్కడ నుండి పారిపోయేందుకు ప్రయత్నం చేస్తుండగా వారిని వెంబడించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారణ చేయగా నేరం ఒప్పుకున్నట్లు డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు, కేసును పది రోజులలో చేదించినందుకు చాకచక్యంగా వ్యవహరించిన సిఐ వెంకట రాజా గౌడ్ ఎసై నారాయణ గౌడ్ సిబ్బంది రాజశేఖర్, భాస్కర్, లను ఆయన అభినందించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ పది రోజుల క్రితం ఖాజాపూర్ గ్రామంలో చిగుళ్ల మల్లయ్య అనే వ్యక్తి ఇంట్లో దొంగతనానికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన మహిపాల్, కరుణాకర్, మహేష్, భూపాల్ అనే నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి13 తులాల బంగారం, 950 గ్రాముల వెండి, 1,24500 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు, దొంగతనానికి పాల్పడిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఎవరి ఇంటిలో చోరీ జరిగిన చోరీకి ఎంత గురైందో అంత మాత్రమే ఫిర్యాదు చేయాలని తప్పుడు సమాచారం ఇస్తే వారిపై కూడా కేసు నమోదు జరుగుతుందని ప్రజలు ఇది గమనించాలని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పైలట్ల మానసిక స్థితిపై ఆందోళన

ఎదుర్కొనేందుకు సహాయం చేయాలని సూచించింది.కాగా, సిబ్బంది విశ్రాంతి, శిక్షణ, ఆపరేషన్ లోపాలపై డీజీసీఏ నుంచి నాలుగు షోకాజ్ నోటీసులు అందినట్టు ఎయిరిండియా ధ్రువీకరించింది. గతేడాది తమ సంస్థ అందజేసిన స్వచ్ఛంద నివేదిక ఆధారంగా ఈ నోటీసులు జారీ అయినట్టు తెలిపింది. ఎయిరిండియా ప్రతినిధి స్పందిస్తూ: 'మా స్వచ్ఛంద నివేదికల ఆధారంగా వచ్చిన నోటీసులే వాటికి తగిన విధంగా స్పందిస్తాం సిబ్బంది, ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీలేదు' అన్నారు. కాగా, గత ఆరు నెలల్లోనే ఎయిరిండియాకు 13 భద్రతా ఉల్లంఘనల నోటీసులు రావడం గమనార్హం. రెండు రోజుల కిందట హాంకాంగ్ నుంచిడి ఢిల్లీకి వచ్చిన %ూ%321 విమానంలో ల్యాండ్ అయిన కాసేపటికే మంటలు చెలరేగాయి. దీనికి ముందు రోజు కోచి–ముంబయి ఫ్లైట్ రన్‌వే అదుపుతప్పడంతో ఇంజిన్ కవర్ దెబ్బతింది. అలాగే, ఢిల్లీ–కోల్‌కతా విమానం చివరి నిమిషంలో టేకాఫ్ నిలిచిపోయింది. ఇలా వరుస ఘటనలు ఎయిరిండియా విమానాల్లో భద్రతపై ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక అందజేసింది. పైలట్లు ఇంధనం స్విచ్ఛ ఆఫ్ చేసినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డులో ఉందని విదేశీ మీడియా కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలను పైలట్ల సంఘం, విమానయాన నిపుణులు తీవ్రంగా ఖండిస్తున్నారు. బోయింగ్ విమానాలు నడుపుతున్న అన్ని దేశీయ విమానయాన సంస్థలకు ఇంధన స్విచ్‌లను పరీక్షించాలని డీజీసీఏ ఆదేశించింది.

## బ్రిటన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం

తాత్కాలికంగా బదిలీ అయిన ఉద్యోగులు, యూకే కంపెనీల నుంచి భారతదేశంలో తాత్కాలికంగా పనిచేసే ఉద్యోగులు, రెండు దేశాలలో సామాజిక భద్రతా చెల్లింపులు చేయాల్సిన అవసరం లేదు. వారి స్వదేశంలో మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. ఈ మినహాయింపు ఒక సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలకు పొడిగించారు. రెండు దేశాలు రక్షణ, విద్య, వాతావరణం, టెక్నాలజీ, ఆవిష్కరణలలో సన్నిహిత సహకారంపై అంగీకరించాయి. నేర రికార్డుల భాగస్వామ్యంతో కూడిన కొత్త ఒప్పందం కోర్టు కార్యకలాపాలకు, ఖచ్చితమైన వాచ్‌లిస్ట్‌ల నిర్వహణకు, ట్రావెల్ బ్యాన్‌ల అమలుకు సహాయపడుతుంది.నఅక్రమ వలసలను ఎదుర్కోవడానికి మెరుగైన ఇంటెలిజెన్స్ షేరింగ్, ఆపరేషనల్ సహకారంపైనా సంతకాలు జరిగాయి. ఇది ఆర్గనైజ్డ్ క్రైమ్, సీరియస్ ఫ్రాడ్, రప్షన్‌ను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది.యూకే, భారతదేశంలో పెట్టుబడుల రక్షణ కోసం బైలాటరల్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రీటీపై చర్చలు కొనసాగుతున్నాయి. స్టార్మర్ ఈ ఒప్పందాన్ని "చారిత్రాత్మకం" అని అభివర్ణించారు. ఇది బ్రిటిష్ కార్మికుల జీవన వ్యయాన్ని తగ్గించడంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో సహాయపడుతుందని చెప్పారు. ఈ ఒప్పందం మే 2025లో ప్రకటించబడినప్పటికీ, భారత కేబినెట్ ఈ వారం దీనిని ఆమోదించింది. ఇది పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంది . అమలులోకి రావడానికి కనీసం ఒక సంవత్సరం పట్టవచ్చు. ఈ ఒప్పందం చర్చలు 2022లో మాజీ యూకే ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ హయాంలో ప్రారంభమయ్యాయి. ఇప్పటికి ఓ స్పష్టత వచ్చింది.

### ఫిడే చెస్ ఫైనల్‌కు చేరుకున్న

# దివ్య దేశ్ ముఖ్

ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయురాలుగా.. దివ్య దేశ్ ముఖ్ చరిత్ర సృష్టించింది. జార్జియాలోని బటుమిలో జరిగిన %ఖీ×ణజు% మహిళల ప్రపంచ కప్ 2025 సెమీఫైనల్‌లో జరిగిన 2వ గేమ్‌లో చెస్‌లో, భారతదేశానికి చెందిన దివ్య దేశ్‌ముఖ్ చైనాకు చెందిన టాన్ జోంగీని ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. మంగళవారం జరిగిన మొదటి గేమ్‌ను డ్రా చేసుకున్న తర్వాత, సెమీఫైనల్‌లో భారత చెస్ స్టార్ తన ప్రత్యర్థిని ఓడించి 1.5-0.5 తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో దేశ్‌ముఖ్ 2026లో జరగనున్న క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో కూడా చోటు దక్కించుకుంది, ఈమె తన మొదటి గ్రాండ్ మాస్టర్ (జీఎం) నార్మ్‌ను కూడా సాధించింది. 19 ఏళ్ల దివ్య దేశ్ ముఖ్.. మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లోకి ప్రవేశించిన మొదటి భారతీయురాలు కావడం విశేషం

### సోనియా గాంధీ రాసిన లేఖ

# నాకు ఆస్కార్ లాంటిది

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఇంత సమగ్రమైన కులగణన ఎవరూ చేపట్టలేదని, అందువల్ల దీనిని తెలంగాణ మోడల్‌గా కాకుండా, ఒక 'రేర్ మోడల్'గా అభివర్ణించవచ్చని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సర్వే ఫలితాల ఆధారంగా బీసీలకు విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించే రెండు బిల్లులను తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. వీటిని భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రధాని మోడీ పుట్టుకతో ఓబీసీ కాదని, లీగల్‌గా మార్చబడిన ఓబీసీ అని, అందుకే ఆయన బీసీల కోసం ఏమీ చేయరని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీల కోసం అన్ని త్యాగాలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర సర్వేలో 94,863 మంది ఎన్యూమరేటర్లు, 9,628 మంది సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వీరు 94,261 ఎన్యూమరేషన్ బ్లాక్‌లలో 56 ప్రశ్నలతో ఇంటింటికీ వెళ్లి 3.55 కోట్ల మంది జనాభా (96.9%) సమాచారాన్ని సేకరించారు. 76,000 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు కేవలం 36 రోజుల్లో ఈ భారీ డేటాను డిజిటలైజ్ చేశారు. ఈ సర్వే ఫలితాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 56.4% (బీసీ ముస్లింలు 10.08%), ఎస్సీలు 17.45%, ఎస్టీలు 10.08%, ఉన్నత కులాలు 10.09%, 3.09% మంది తమకు కులం లేదని పేర్కొన్నారు. ఈ డేటా ఆధారంగా తెలంగాణ 'ఎక్స్ రే' తేలిందని, ఎవరెంతో వారికంత దక్కాలని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో ఎవరి వాటాలు వారికి లభించాలని, ఇందుకు దేశమంతా డేటా బేస్డ్ సర్వే జరగాలని అభిప్రాయపడ్డారు. ఏ వర్గానికి అన్యాయం జరగకూడదన్నదే కాంగ్రెస్ పార్టీ విధానమని ఖర్గే స్పష్టం చేశారు. తెలంగాణ సామాజిక న్యాయం దిశగా సాగుతోందని పేర్కొన్నారు. బీసీలలో ముస్లింలను చేర్చితే రిజర్వేషన్లు 60% దాటుతాయని తెలిపారు. అలాగే, ఆంగ్ల విద్య దేశానికి చాలా అవసరమని, దీనితో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఫలించిన హైడ్రా కృషి

పనులు ఆదర్శనీయంగా నిలిచాయి. సంస్కృతి, పర్యావరణ ప్రాధాన్యత కలిగిన బతుకమ్మ కుంటను శుభ్రపరచడం ద్వారా 'హైడ్రా' బృందాలు నగర పౌరుల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు తమ నిబద్ధతను చాటుకున్నాయి. పండుగలకు ముందు ఈ కుంటలను శుభ్రం చేయడం ద్వారా భక్తులకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే కాకుండా నగరంలోని జలవనరుల పునరుజ్జీవనానికి దోహదపడుతున్నాయి. నాలాలు, చెరువుల శుభ్రత కేవలం దుర్వాసనను తగ్గించడమే కాకుండా, వర్షాకాలంలో వరద ముంపును నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చెత్తతో నిండిన నాలాలు నీటి ప్రవాహాన్ని అడ్డుకుని చిన్న వర్షాలకే కాలనీలు, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడానికి కారణమవుతాయి. హైడ్రా బృందాల నిరంతర శ్రమ ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నగరవాసులు ఆశిస్తున్నారు. నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పౌరులు కూడా తమ వంతు బాధ్యతగా చెత్తను నాలాల్లో పారవేయకుండా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

హైడ్రా – జీహెచ్ఎంసీ పరస్పర సహకారంతో పని చేస్తే వర్షాకాలం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడగలమని హైడ్రా – జీహెచ్ ఎంసీ కమిషనర్లు శ్రీ ఏవీ రంగనాథ్, శ్రీ కర్ణన్ అభిప్రాయ పడ్డారు. సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న సమస్యలు వాటి పరిష్కారంలో ఇబ్బందులపై ఇరువురు కమిషనర్లు గురువారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో చర్చించారు. ఇరు శాఖల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నాలా నెట్‌వర్క్‌పైన క్షుణ్ణమైన అవగాహన ఉన్న జీహెచ్ఎంసీ ఏఈలు, డీఈలు ఫీల్డ్‌మీద పనిచేస్తున్న హైడ్రా మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్(ఎంఈటీ)లు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు(డీఆర్ ఎఫ్) బృందాలకు సహకారం అందించాలని ఇరువురు కమిషనర్లు సూచించారు.

హైడ్రా – జీహెచ్ ఎంసీ వేర్వేరు కాదని రెండు విభాగాల లక్ష్యం ప్రజలకు ఇబ్బంది లేని మెరుగైన జీవనాన్ని అందించడమే అనేది గ్రహించాలని ఇరు శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వర్షం పడినప్పుడు రహదారులను, నివాస ప్రాంతాలను వరద ముంచెత్తకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇరు శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జలమండలి సహకారం కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 25, జూలై 2025

# మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

## సీఎం సహాయనిధి
## నిరుపేదలకు ఒక వరం



రామాయంపేట. 24.( ప్రజా సర్వం) మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లాడి వెంకటి అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రొయ్యల హరిప్రసాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో రూ. 54,000 వేల నిధులు మంజూరు అయ్యాయి. గురువారం బాధితుడికి చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో.పట్టణ కాంగ్రెస్ నాయకులు అల్లాడి వెంకటేశం, బొట్ల బాబు, సుంకోజు దామోదర్, ఎనిశెట్టి అశోక్ గుప్తా, గోల్పర్తి సత్యం, మహమ్మద్ అబ్బాస్, బైరం శంకర్,కోటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు
### ఘనంగా నిర్వించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి




**రామాయంపేట. 24.( ప్రజా సర్వం)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్య అతిథి హాజరై కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మరి విడత ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి, తెలంగాణ పురాణ నిర్మాణంలో పాలుపంచుకున్న కేటీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. మున్సిపల్, ఐటీ శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు కేటీఆర్ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుట్టి యాదగిరి, బసనపల్లి రాజు యాదవ్, ఉమామహేశ్వర్, సుభాష్ నాయక్, ఎస్కే హైమద్, కన్నపురం కృష్ణ గౌడ్, కాట్రియాల రాజేందర్ గుప్తా, బిక్షపతి, బోయిని స్వామి,నవాత్ మహేష్, భూమ మల్లేశం, పోచమ్మల ఐలయ్య, మాజీ సర్పంచ్ ప్రభావతి, శ్రీకాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు


## 52 ప్రభుత్వ పాఠశాలలు,
## ఎంఈఓ కార్యాలయంలో ఆడిటింగ్



**రామాయంపేట. 24.( ప్రజా సర్వం )** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో గురువారం ఆడిటింగ్ నిర్వహించారు. రామాయంపేట మండల పరిధిలోని 52 ప్రభుత్వ పాఠశాలలు, నిజాంపేట మండల పరిధిలోని 30 ప్రభుత్వ పాఠశాలలకు 2024 -25 సంవత్సరంలో ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు, వాటి వినియోగంపై పూర్తిస్థాయిలో అధికారులు ఆడిటింగ్ నిర్వహిస్తున్నారు. 82 పాఠశాలలకు సంబంధించి పూర్తిస్థాయి ఆడిటింగ్ నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని ఎంఈఓ శ్రీనివాస తెలిపారు

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్పిసి)**



**శామీర్ పేట జూలై 24(ప్రజా స్వరం)** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా శామీర్ పేట మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో గురువారం శామీర్ పేట తహసీల్దార్ కు మెమోరాండం సమర్పించడం జరిగింది. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జిఓ నం 25ను సవరించాలని, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఏలను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని, జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు పి తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి యు. కుమార్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల బాధ్యులు గోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

**- ముస్లింలకు 10% ఇస్తూ పేరుకు బిల్లు మాత్రం బీసీ బిల్లు...**

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి..**





**మెదక్ జూలై 24 (ప్రజా స్వరం)** బీసీ బిల్లు పేరును మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ కి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి హితవుపరికారు. గురువారం మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ రిజర్వేషన్ పై ప్రెస్ కాన్ఫరెన్స్ లో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 % బీసీల రిజర్వేషన్ పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పుడు మేము స్వాగతించాం కానీ అంబేద్కర్ చెప్పిన మతపరమైన రిజర్వేషన్లు స్వాగతించమని పేర్కొన్నారు. ఈ తెలంగాణ ప్రభుత్వం 42 % లో ఎప్పుడూ లేని విధంగా ముస్లింలలో ఓబీసీ ముస్లింలు 10 % అని చెప్తూ బీసీ సమాజాన్ని మోసం చేస్తుందని అన్నారు. అసలు ఇది ముస్లిం రిజర్వేషన్ కోసమా బీసీ రిజర్వేషన్ కోసమా అనేది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 42 % వాటాలో భాగంగా రాష్ట్ర క్యాబినెట్లో ఎంత మంది బిసి మంత్రులు ఉన్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏంఎల్ఎన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, సుభాష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాముల నాయక్, జిల్లా నాయకులు రంజిత్ రెడ్డి, ప్రభాకర్, రాజేందర్, కల్కి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 29న రాష్ట్ర సమాచార కమిషనర్లు పర్యటన

**- సమాచార హక్కు పై అవగాహన కల్పించాలి..**

**- ఆర్టిఐ పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి.**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**




**మెదక్ జూలై 24 (ప్రజా స్వరం)** సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం గురించి పౌర సమాచార అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ ఆధ్వర్యంలో పౌర సమాచార అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు కలెక్టర్ పాల్గొన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో జరిగిన సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29 న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్,



రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, హైదరాబాద్ నుండి మెదక్ వరకు పర్యటన కార్యక్రమం ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఒక పిఐఓ ఉంటారని, అతను లేదా ఆమె ప్రజల సమాచార అభ్యర్థనలను స్వీకరించి, వాటికి సమాధానం ఇస్తారని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి పౌర సమాచార అధికారులు మరింత అవగాహన కలిగి ఉండాలని "దరఖాస్తుదారులకు సమాచారం అందించడం సంబంధిత అధికారుల బాధ్యత" అని అన్నారు. నిబంధనలకు లోబడి పౌరులకు సమాచారం అందించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. సదస్సులో, అధికారులు చట్టం యొక్క వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా పౌరుల నుండి అభ్యర్థనలను స్వీకరించడం, సమాచారాన్ని అందించడం, అప్పీళ్లను నిర్వహించడం వంటి విషయాలపై. స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఆర్టీఐ ప్రక్రియ సజావుగా జరిగేలా చూసుకోవాలని, సమాచార అభ్యర్థనలను సకాలంలో అందించడానికి, ప్రజలకు అవసరమైన సమాచారం సులభంగా అందించడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు.

జిల్లాలో ఆర్టిఐ పెండింగ్ దరఖాస్తులపై వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్, సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి తూప్రాన్ జై చంద్రారెడ్డి, మెదక్ రమాదేవి పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.

# అతిగా యూరియా వాడితే అనర్థమే

## - ఏవో రాజ్ నారాయణ

**రామాయంపేట. 24.( ప్రజా సర్వం )** మెదక్ జిల్లా రామాయంపేట మండలం రసాయన ఎరువుల వాడకం తగ్గించే లక్ష్యంగా ముఖ్యంగా నత్రజని సంబంధ ఎరువైనటువంటి యూరియా వాడకం తగ్గించే దిశగా గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పచ్చిరొట్ట పంటల సాగు మరియు వాటిని కలియ దున్నడం వల్ల కలిగే లాభాలపై క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృతంగా వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుంది ముఖ్యంగా సీజన్కు ముందుగానే పచ్చిరొట్ట విత్తనాలు అయినటువంటి జీలుగా విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందించడం జరిగింది రామాయంపేట మండల వ్యాప్తంగా 276.30 క్వింటాళ్ల జీలగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని సుమారుగా 639 మంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని వీరు దాదాపుగా 2274 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది ముఖ్యంగా మోతాదుకు మించి ఎక్కువ యూరియాను వాడడం వల్ల రైతులకు పంటల దిగుబడి పెరుగుతుందని అపోహ పడుతున్న నేపథ్యంలో రైతులకు తక్కువ మోతాదులో యూరియా వాడాల్సిందిగా వ్యవసాయ శాఖ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా ఈరోజు కోనాపూర్ గ్రామంలో అశోక రెడ్డి అనే రైతు యొక్క జీలగ విత్తనం వేసిన క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయవ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ జీలుగా వంటి పచ్చిరొట్ట పంటల వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని ముఖ్యంగా భూసారం పెంపుదల, సేంద్రియ కర్బన పదార్థం పెంపు,సూక్ష్మజీవుల అభివృద్ధి ,సూక్ష్మ పోషకాల లభ్యత ,నేల గుల్లబారటం కలుపు మొక్కల నివారణ, రసాయన ఎరువుల ఖర్చు తగ్గింపు, నీటి నిలుపుదల శక్తి పెంపొందించడం , ముఖ్యంగా యూరియా వాడకం 25 నుంచి 30% వరకు తగ్గింపు, చౌడు భూముల పునరుద్ధరణ ,వంటి ఎన్నో లాభాలు ఉన్నాయి జీలగ పంటను 40 రోజులపాటు పెంచి



పూత రాకముందే నేలలో కలియ దున్ని నట్లయితే దాదాపుగా 8 నుంచి 12 టన్నుల జీవపదార్థం నేలలోకి చొప్పించడం ద్వారా నేలలో సమూల మార్పులు జరుగుతాయి

ముఖ్యంగా సూక్ష్మజీవులకు వానపాములకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది ,సేంద్రియ కర్బన పదార్థం పెరగడం వల్ల వేసిన పోషకాలు అతి సులువుగా మొక్కల వేర్ల ద్వారా అందడం జరుగుతుంది ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది ముఖ్యంగా జీలుగా పప్పు జాతి పంట కాబట్టి ఇది గాలిలోని నత్రజనిని స్వీకరించి వేరు బుడిపెల ద్వారా నత్రజనినీ స్థిరీకరించడం ద్వారా రైతులు వాడాల్సిన యూరియాలో 25 నుంచి 30% తగ్గించుకోవడం ద్వారా రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చు అదేవిధంగా యూరియా మోతాదును తగ్గించడం ద్వారా మొక్కలలో చీడపీడల సమస్య తక్కువగా ఉంటుంది. అదేవిధంగా పప్పు జాతి పంటలకు వేగంగా పెరిగే లక్షణం ఉండటం వల్ల పంటలలో వచ్చే కలుపు మొక్కలకు కంటే వేగంగా పెరిగి కలుపు మొక్కల యొక్క పెరుగుదలను పరోక్షంగా నియంత్రిస్తుంది , వరి గడ్డి జాతికి చెందిన మొక్క, జీలుగా పప్పు జాతి మొక్క ,గడ్డి జాతి మొక్క నుండి పప్పు జాతి మొక్కలకు పంటల మార్పిడి చేయడం ద్వారా చీడపీడల వృద్ధి తగ్గించే అవకాశం ఉంది కావున రైతులు పచ్చి రొట్ట పంట వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని వీటిని కలియ దున్నడం వలన అనేక దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక

మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్

హైదరాబాద్ శుక్రవారం 25, జులై 2025

# విద్యార్థులు ఇష్టంగా చదువుకుని మంచి ఫలితాలను సాధించాలి: జిల్లా కలెక్టర్ మను చౌదరి





**శామీర్ పేట జూలై 24(ప్రజా స్వరం)** విద్యార్థులు ఇష్టంగా చదువుకుని మంచి ఫలితాలను సాధించాలని, అందుకు అవసరమైన వసతులను కల్పిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం శామీర్ పేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి విజయ కుమారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు ఎన్ని ఉన్నాయని హెడ్ మాస్టర్ ను అడిగారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్లు అవసరమని హెడ్ మాస్టర్ తెలుపగా, ఇంజనీర్లతో అంచనాలు వేయించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టరు సూచించారు. అనంతరం సిలబస్ ఎంత వరకు అయినదని, భోజనం ఎలా ఉంటుందని, హెడ్ మాస్టర్ అడిగినవి కాకుండా ఇంకేమైన మీకు సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టరు అడిగారు. అన్ని సౌకర్యాలు బాగున్నాయని, మధ్యాహ్న భోజనం కూడా బాగుంటుందని విద్యార్థులు సమాధానమిచ్చారు. కలెక్టర్ పాఠశాలనంతా కలియ తిరిగి పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు.

విద్యార్థులకు అర్థం కాకుండా గంటల తరబడి తరగతులు తీసుకోవడం కంటే వారికి సులువుగా సారాంశం అర్థమయ్యేలా ఎలా చెప్పాలనే అంశాలను గ్రహించాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి

# విశేష స్పందన



**మేడ్చల్, జూలై 24( ప్రజాస్వరం )** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో నూతనంగా ప్రారంభమైన లైఫ్స్పాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శివరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 300 మంది పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నట్టు లైఫ్స్పాన్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది, ఇందులో థైరాయిడ్ , యూరిక్ యాసిడ్, లిపిడ్ ప్రొఫైల్, బిపి షుగర్ వంటివి ఉచితంగా నిర్వహించినట్టు వారు తెలిపారు,ఈ సందర్భంగా లైఫ్స్పాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కుమార్,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సురేష్ రాజు , మాట్లాడుతూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, అలాగే మున్సిపల్ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ అద్భుతంగా స్పందించారని అన్నారు, 300కు పైగా మంది ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహి%శీ%చుకున్నారని, వారికి డాక్టర్లు సలహాలు సూచనలు అందించడం జరిగిందన్నారు,

## లారీని ఆపి డబ్బులు డిమాండ్ చేసిన

# యూత్ కాంగ్రెస్ నేత

**శామీర్ పేట జూలై 24(ప్రజా స్వరం):** తాము మైనింగ్, ఆర్టీవో అధికారులమని అర్ధరాత్రి లారీలను ఆపుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడితో పాటు మరో ఇద్దరిని శామీర్ పేట పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే భానుచందర్, కే వేణు, ఎం రాజు మంగళవారం అర్ధరాత్రి మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ ఎల్లమ్మ గుడి సమీపంలో లారీని అడ్డగించి తాము మైనింగ్, ఆర్టీవో అధికారులమని డ్రైవర్ రామాంజనేయులుతో దురుసుగా ప్రవర్తించారు. లారీని కర్రలతో కొడుతూ హంగామా చేశారు. డ్రైవర్ ను బెదిరించి యజమానితో మాట్లాడంచాలన్నారు. యజమానిని దుర్భరాలాడుతూ డబ్బులు డిమాండ్ చేశారు. లారీ యజమాని ఎం రామకృష్ణ, లక్ష్మాపూర్ కు చెందిన అనిల్ అక్కడికి చేరుకున్నారు. ఈ సమయంలో నిందితులు డ్రైవర్ రామాంజనేయులను కర్రతో బలంగా చేయిపై కొట్టి గాయపరిచారు. అలాగే మొబైల్ ఫోను ధ్వంసం చేశారు. అడ్డువచ్చిన యజమాని రామకృష్ణ, అనిల్ ను కూడా గాయపరిచారు. అనంతరం టిప్పర్ లారీ తాళాలు తీసుకుని అక్కడినుండి పారిపోయారు. నిందితులను గుర్తించి కేసు నమోదు చేశామని, వీరంతా లక్ష్మాపూర్ కు చెందిన వారని పోలీసులు వివరించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మెదక్ జూలై 24 (ప్రజా స్వరం)** మాజీ మంత్రి, బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మెదక్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల కార్యకర్తలు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆ భగవంతుడు మరింతో మనోధైర్యాన్ని ఇచ్చి గట్టిగా పోరాడే శక్తిని ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్ కె శ్రీనివాస్, ఆర్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి రాజు, పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్ లింగారెడ్డి నియోజకవర్గంలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మాస శివరాత్రి పూజలు



శామీర్ పేట, జూలై 24 (ప్రజా స్వరం) : ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. బుధవారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేటకు, అలాగే ఉప్పరపల్లికి చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# నాణ్యమైన వైద్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యం

- ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగం పెంచాలి.
- బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థుల నాణ్యమైన మెనూ అందించాలి.
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..





**మెదక్ జూలై 24 (ప్రజా స్వరం)** నాణ్యమైన వైద్య సేవలు, ఇందిరమ్మ ఇండ్ల సమర్థ పురోగతి, సంక్షేమ శాఖ వసతి గృహాల పనితీరు పై కలెక్టర్ రాహుల్ రాజ్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు సలహాలు అందిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని దానికి అనుగుణంగా జ్వరాలకు సంబంధించి మందులు అందుబాటులో ఉంచుకోవాలని, రోగులకు ఉత్తమ వైద్య సేవలు లక్ష్యంగా పనిచేయాలన్నారు, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం ద్వారా దశలవారీగా బిల్లు లబ్ధిదారుని అకౌంట్లో జమవుతుందని తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని, కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక వసతులతో ప్రభుత్వం విద్యాసంక్షేమానికి విశేష కృషి చేస్తుందని మంచిగా చదువుకుని విద్యను అభ్యసించే పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మగ్దూంపూర్ హత్య కేసులో

# ఇద్దరి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు




**తూప్రాన్ , జూలై 24, ప్రజాస్వరం:** మెదక్ జిల్లా శివంపేట మండలం మగ్దుంపూర్ శివారులో గత రెండు రోజుల క్రితం ఓ యువకుడిని కొట్టి హత్య చేసిన సంఘటనలో ఇద్దరు నిందుతులను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ బోరబండకు చెందిన మహమ్మద్ సబీల్ (21) కార్ డెంటింగ్ దుకాణంలో పనిచేసేవాడు.అదే షాప్ ఓనర్ దగ్గరి బంధువుల అమ్మాయిని ప్రేమించి నెల రోజుల క్రితం పెళ్ళిచేసుకోవడానికి తీసుకుని వెళ్ళిపోయి తిరిగి హైదరాబాద్ వచ్చారు. ఇరు కుటుంబ సభ్యులు ఒప్పుకుని కొద్ది రోజుల్లో పెళ్లి చేస్తామని వారికి నచ్చజెప్పి అమ్మాయిని తీసుకుని వెళ్ళిపోయారు.అమ్మాయి మైనర్ కావడం తో ఎక్కడ తనకిచ్చి పెళ్లి చెయ్యారో అని అప్పటినుండి సబీల్ అమ్మాయికి అన్న వరుస అయినటువంటి హైదరాబాద్ బోరబండ కు చెందిన మహమ్మద్ అప్సర్ (ప్రస్తుతం సంగారెడ్డి లో ఉంటున్నడు.) కు ఫోన్ చేసి మీ బాబాయి కూతురు నాతో దిగిన ఫోటోలు ఉన్నాయి. ఆమెకు నాతో పెళ్ళి చేయకపోతే ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు.అప్పటి నుండి అప్సర్ ఫోటోలను డిలిట్ చేయమని ఎంత చెప్పిన సబీల్ వినకపోవడంతో తనను చంపేస్తేనే అందరికి మనశ్శాంతి ఉంటుందని పథకం ప్రకారం రెండు రోజుల క్రితం అప్సర్ తన స్నేహితుడు అయినటువంటి సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సారోల్ల సంతోష్ తో కలిసి హైదారాబాద్ వెళ్ళాడు. సబీల్ కు ఫోన్ చేసి మాట్లాడానికి రమ్మని పిలిచి కారులో మెదక్ జిల్లా శివంపేట మండలం మగ్ధుంపూర్ గ్రామాశివారులోకి తీసుకొచ్చి సబీల్ ఫోన్ లో ఉన్న అప్సర్ బాబాయి కూతురు ఫోటోలను డిలిట్ చేయమని ఎంత చెప్పిన వినకపోవడంతో అప్సర్,సంతోష్ లు ఇద్దరు కలిసి సబీల్ తో గొడవ పడి తలను పక్కన ఉన్న ప్రీకాస్ట్ గోడకు బలంగా కొట్టడు దీంతో తీవ్రంగా గాయపడి కిందపడిపోయాడు. పక్కనే ఉన్న బండరాయితో సబీల్ తల పై మొఖం పై కొట్టి చనిపోయాడని నిర్ధారణ చేసుకుని పారిపోయారు.మక్దూంపూర్ సెక్రటరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టగా గురువారం తూప్రాన్ సిఐ రంగక్రిష్ణ,శివంపేట ఎస్సై తూప్రాన్ టోల్గేట్ వద్ద అప్సర్, సంతోష్ లను పట్టుకుని విచారించగా సబీల్ ను చంపినట్లు ఒప్పుకున్నారన్నారు. వారిద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న ఒక స్విఫ్ట్ కారు,రెండు ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించనున్నట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు.

## రాజ బొల్లారంలో

# ఘనంగా వనమహోత్సవం



**మేడ్చల్, జూలై 24( ప్రజా స్వరం )** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం వార్డు పరిధిలో 100రోజుల ప్రణాళిక లో భాగంగా వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని పలుచోట మునిసిపల్ సిబ్బంది, కార్మికులు, నాయకులు అందరూ ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. గ్రామ సెక్రెటరీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని యువకులు, ప్రజలందరి ప్రోత్సాహంతో వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999